# ఈ కథింతే

★



★ రచన: శ్రీ జి. జగన్నాథ రావు ★

'ఏది ఎట్లా వున్నా ఈ పెద్దవాళ్ళకే చెల్లింది సుముండి! ఏ కార్యం ఎట్లా చేసుకోవాలో వీళ్ళకుబాగా తెలుసు...'

'అవునంతే...'

'చేశాడు లెండి మహా! ఈపాట ఎవడు చేసుకోడుగనక...'

'అవును చేసుకోవచ్చు!'

'ఇంతాచేసి; ఆ పాతకాలపు పల్లకిలో వూరేగింపు పెట్టాడు చూడండి!'

'పాపం యిప్పటికి తడిసిమోపెడయి వుంటుంది! ఇంకా ఆ ఖర్చంటే!...'

'ఇంతా చేయగా లేనిది!?...అయినా మన కెందుకొచ్చిన మాయదారి సంతయిది...వింటే మంచివాడు కాడు...'

ఈ పొగడ్తలూ; విమర్శలూ; ప్రెశిడెంటుగారబ్బాయి పెళ్ళి వూరేగింపు వెనుకచేరిన జనాలవి. నాలుగు రోడ్లకూడలికి వచ్చి ఆగింది ఆ వూరేగింపు. పల్లకి మోస్తున్న నలుగురు మనుషులూ ప్రగాఢ నిట్టూర్పులు విడిచారక్కడికి రాగానే. సన్నాయి కీర్తనందుకుంది. యువతులు లైనుగా పాట పాడుతూ అంగవిన్యాసంచేయనారంభించారు. బ్యాండు మేళం బాబిలో పాట వాయిస్తోంది.

ఈర్నాలు వాయించేవాళ్ళతో కర్నంవాళ్ళమ్మాయి పెళ్ళి విషయం కామోసు మాట్లాడుతున్నాడు. అంచేత అవిమాత్రం చల్లగా వూరుకున్నాయ్.

'మీపని మీదయితే మీతో నాకు సంబంధం లేదన్నట్లు పెళ్ళి కుమారుడు చూశాడు కొంటెచూపు పెళ్ళికుమార్తె వేపు చిలిపి చూపు విసిరి, కొంటెనవ్వు నవ్వింది. అదిచూసి పెళ్ళి కుమారుడు ఆశ్చర్యపోలేదు. అందుక్కారణం ఆమె, తనకు అక్కయ్య కూతురు కావటమే.

ఇహ ప్రసిడెంటుగారి విషయానికొస్తే...

మతిపోయి ఇహ గతిలేక కాలు గాలిన పిల్లిగా పచార్లు చేయసాగాడు. పెళ్ళి తన అబ్బాయిది. వూరేగుతున్నది తన అబ్బాయి. అందుకు అయిన ఖర్చులతనవి. 'అట్లాంటిది వీళ్ళెందుకు? ఇట్లా వాగుతారు?'' అయినా తను చెబుతూనే వున్నాడు. ఇంటిదగ్గరవాళ్ళు తను చెప్పినదానికి సమ్మతిస్తేనా?

తనకూ వుద్దేశ్యం వుంది. కాలం మారింది.

---

సుబ్రహ్మణ్యం, పి. బి. శ్రీనివాస్, జానకి, వసంత, పి. లీల, భానుమతి, ఉషా ఉతుప్, ఛాయ: లక్ష్మన్ గోరె, ప్రొడక్షన్ కంట్రోలర్: పి. వి. రత్నం, కూర్పు: బి. హరినారాయణ.

తారాగణం: భానుమతి, రోజారమణి, పండరీబాయి, విజయభాను, ఛాయాదేవి, సుకుమారి, శ్రీధర్, కాంతారావు, త్యాగరాజు, పద్మనాభం, నాగేష్ నూతన నటి విదుబాల. స్క్రీన్ ప్లే, సంగీతం, దర్శకత్వం: పద్మశ్రీ డాక్టర్ భానుమతీ రామకృష్ణ.

తన అబ్బాయి ఆఖరువాడు గనుక కారులో వూరేగించాలనుకున్నాడు. కాని తన వుద్దేశ్యాలను వమ్ముచేసిన తన అమ్మపై కోపంవచ్చిందాక్షణం— 'తరతరాలుగా వస్తుందిరా అబ్బాయ్! ఈ ఆచారం. నువ్విప్పుడు క్రొత్తగా కార్లో ఊరేగింపెడతానంటావేంటి?' అంటూ ఆచారాల అడ్డుగోడకట్టినందుకు.

కొడుకయినా ముచ్చటపడి ఆప్రసక్తి తెస్తాడని చూసాడు. కాని— 'వాడో బుద్ధావతారం! ప్రతిదానికీ బుర్ర వూపేయటం తప్పిస్తే ఇంకేంచాతనయి చావదు వెధవకి' అక్కసుగా అనుకున్నాడు.

★ ★ ★

బ్యాండు మేళం లేకపోయినా, సన్నాయి పాట పాడకపోయినా యువతుల భాగోతం లేకపోయినా, ప్రజల మెప్పుకోసం అదోడప్పుల వూరేగింపు.

సీపరు చిన్నయ్య కారులో కూర్చుని అప్రయత్నంగా రోడ్డువేపు చూస్తున్నాడు 'నేను మాత్రం కారులో వూరేగలేనా?' అన్నట్లు.

చిన్నయ్య కారులో వూరేగాలనుకున్నాడు కాని—

'యాందిరబ్బాయ! కారులో వూరేగుతనంటవ్. మనయింటా వంటా గట్టాంటివి నేవుగందా? అట్టాంటిది వూరేగింపెడ్తివి! ఎటా...కారులో! మనబోటివోళ్ళకి ఆకారు తలుపు ఎట్టా తియ్యాల్లో తెలియదుగందా?' అని అడ్డు చెప్పింది చిన్నయ్యకువున్న చిన్నమ్మ.

'అట్టాటి మాటల్చెప్పకే! ఇయ్యేరోజులు... నీ ఏడ్పుగాలపు రోజులుగావ్. అంచేత నువ్వే అడ్డు చెప్పకు'

బనియన్ల తయారింపులో మా ప్రత్యేక తయారింపులు
★ గాయత్రి ఫైన్ - సరైన కొలత
★ విస్పా ఫైన్ - సరైన కొలత
★ T.N.H స్పెషల్ - సరైన కొలత
★ హాంక్ కాంగ్ - (రీసైజు)
★ నైలాన్ బనియన్లు (రీసైజు)
TNH TRADE MARK
తయారించువారు:
ది సంజప్పా హొజియరీస్ తిరుపూరు-2

'లేనిపోని గొప్పలకు పొయ్యి నువుమాత్తరం ముప్పు దెచ్చుకునేవ్! ఇది యాదించుకో...'

'పోయే నీదొట్టి అనుమానపు బుర్ర...'

'ఝుణక్ ఝుణ్ ఝుణ్ తప్ప త్రాగిన డప్పులవాళ్ళు తమ యిష్టానుసారంగా చేస్తున్నారు డాన్సు.

ఈ వూరేగింపుకూడా నాలుగు రోడ్ల కూడలికి చేరుకుంది.

'ఎవడూ? సీపరు చిన్నయ్యలావున్నాడే!' ఒకళ్ళద్దాలమేస్టారు కళ్ళజోడు సవరించుకుంటూ అన్నాడు.

'అవునవును వాడే!' ఇంకొకాయన.

'ఊహూఁ! వూరేగటానికి కారు కావాల్సొచ్చిందీ ధరిద్రపుగొట్టు మొహానికి. 'పాకీ పనిచేసేబడుద్దాయికి కారులో వూరేగింపు!'

## కావలెను

మా ప్రఖ్యాతిపొందిన సిల్కు మరియు కాటన్ తివాసీలు మరియు కార్పెట్స్, బెడ్ షీట్లు, చీరలు మొదలైన రకాలకు కమిషన్ పద్ధతిమీద ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. వివరములకు—

**FAMOUS TEXTILES**
**BHAVANI - 638302.**

'పోనీలెండి వాడు మాత్రం మనిషి కాడా?
ఈ దెబ్బతో మన ప్రెసిడెంటుగారికి...'

ఆ వూరేగింపు చూసినవాళ్ళందరికీ ఓ రకమయిన హేవగింపు. అట్టాటి వూరేగింపు సీపర్లకు జరగగా చూడలేదు వాళ్ళు. అందుకే ఆశ్చర్యం! చిన్నయ్య బడుగు బ్రతుకునీ, ప్రెసిడెంటుగారి గొడుగు జీవితాన్ని పోల్చి చూసారు. మేడకీ గుడిసెకీ మధ్య వున్నంత వత్యాసం.

ప్రెసిడెంటుగారిని చూసిన చిన్నయ్య గతుక్కుమన్నాడు. చిన్నయ్యను రెండు కళ్ళారా చూసిన ప్రెసిడెంటుగారు పాలు పొయ్యని పాములా ధుమధుమలాడాడు.

దీపావళి అభినందనలు!
తమిళునాడు ప్రభుత్వముచే
అంగీకరించబడినది.
ఎల్లప్పుడూ...
LOTUS HAND LOOMS MADURAI.
లోటస్ బ్రాండ్
బెడ్ షీట్స్, టవల్స్, దోవతులు,
టర్కీ జక్కార్డ్, టవల్సులనే వాడండి!
: తయారించువారు :
లోటస్ టెక్స్టైల్స్
13, ఖాన్ పాలయం 4 వ వీధి,
మధురై-625009.

ప్రెసిడెంటుగారు తీరిగ్గా బయట కూర్చుని పోతవరం పొగాకుచుట్ట చుట్టుకుంటున్నారు.

'దండాలయ్యా!' గొంతు విని తలెత్తాడు.

ఎవరూ? ఓ కొత్త పెళ్ళికొడుగ్గారా! రండి రండి; కాఫీ తెప్పించమంటా రేమిటి? నీ మొకం! నీకంతోటి మరాద తెలిసిపడిపోనేటి? గొణుక్కున్నాడు చిన్నయ్య.

అలా కూర్చోండి! '......'

హనీమూన్ కి వెళ్ళకపోయారా? అలాటివన్నీ మీలాటి పెద్దోళ్ళకి...

ఇందులో పెద్దా చిన్నా ఏముంది? నాలుగు డబ్బులు ఎవరిదగ్గరుంటే వాళ్ళే...

నా శెలవయిపోయినాది! అయితే తీక్షణంగా చూసాడు ప్రెసిడెంటుగారు.

మామూలుగా నాపనిలో నేను... ఇంకెందుకు? నీస్తానే మరొహడ్ని వేసుకోవటం జరిగిందిగా... మా తాతలకాడనుంచి ఈ వుద్యోగం ఒకళ్ళనించి ఒకళ్ళకి మారుతూ వత్తంది. అలాటివి నేను శెలవులో వుండగా మరొకణ్ణి ఇలా;...

చెప్పిన మాట వినని వాడిని నెత్తిన బెట్టుకు పూజిస్తారనుకున్నావా? మీ మాట నే దాటలేదు?

అది నీ అంతరాత్మనడుగు ఇంటికిపోయి... అన్న ప్రెసిడెంటుగారి మాటకు తిరుగులేదని చిన్నయ్యకు తెలుసు. ఇది అన్యాయం అని ఎదురి తిరిగి న్యాయం అడిగిపోయిన జాబును తెచ్చుకోలేని అసహాయ స్థితుడై చిన్నయ్య తిన్నగా ఇంటిదారిపట్టాడు.

★